



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 11 అక్టోబర్ 2025 5 పేజీలు

### సమాచార హక్కు చట్టాన్ని

# పారదర్శకంగా అమలు చేయాలి...

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం 2005 ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో భాగంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టిఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆర్టిఐ చట్టం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను, చట్టం అమలు తీరు, ఆర్టిఐ చట్టంలో ఉన్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీ తనంను పెంపొందించేందుకు ఆర్.టి.ఐ చట్టం తీసుకు తీసుకు వచ్చారని ఆర్టిఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాల యాల పిఐఓ లు ప్రజలు అడిగిన సమాచారాన్ని ఎలాంటి దాపరికం లేకుండా నిర్ణీత సమయంలో నిర్ణీత పద్ధతిలో అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ చట్టం అమలును ఆర్టిఏ చట్టం మార్గదర్శకాలు ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అన్న కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ ఆఫీసర్స్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పిఐఓలు తదితరులు పాల్గొన్నారు.






### రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి

# ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

## - పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ఠ బందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా (మిగతా 2లో)

### ప్రణాళిక బద్ధంగా

# సన్నద్ధం కావాలి

## - సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి

**సూర్యా కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ నాగరాణి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ, సాందీపని డిగ్రీ కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ హాజంయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షా సమయంలో సన్నద్ధం కావాలని, టీనేజ్ లో వచ్చే అవరోధాలను అధిగమించాలని తద్వారా మానసిక ఆరోగ్యం ప్రశాంతంగా ఉండటమే కాకుండా చదువుపై ఎక్కువ దృష్టి (మిగతా 2లో)






# తప్పిపోయిన ముగ్గురు విద్యార్థుల కథ సుఖాంతం..

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి పాఠశాలలో గల ఎస్సీ వసతి గృహం నుంచి మిస్ అయిన ముగ్గురు అమ్మాయిలు ఆచూకీ లభ్యమైనట్లు సమాచారం.ఇద్దరు అమ్మాయిలు హైదరాబాద్‌లో ఒక అమ్మాయి ఆచూకీ నాందేడ్‌లో లభ్యమైనట్లు తెలిసింది. ఈ విషయమై ఇప్పటికే తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు సమాచారం. విద్యార్థులను నిజామాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా వెనకబడిన తరగతుల వసతిగృహానికి చెందిన ముగ్గురు బాలికలు అదృశ్యమైన విషయం తెలిసిందే. పదో తరగతికి చదువుతున్న ఇద్దరు, తొమ్మిదో తరగతికి చెందిన ఓ విద్యార్థిని హాస్టల్? నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో వెంటనే వారు పోలీసులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఘటనపై దర్యాప్తు చేసిన పోలీసులు బాలికలను గుర్తించారు.

### దొంగసొత్తు కేసులో

# ఒక వ్యక్తికి 6 నెలల జైలు 3 వేల జరిమానా

## - బిచ్కుంద కోర్టు తీర్పు వెల్లడించినట్లు తెలిపిన ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష, లేదా రూ.3వేల జరిమానా విధిస్తూ బిచ్కుంద కోర్టు శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పి రాజేష్ చంద్ర పేర్కొన్నారు.కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2020 జులై 17న బిచ్కుందకు చెందిన ఈడెం పోచవ్వ తన ఇంటి నుంచి మధ్యాహ్నం సమయంలో మార్కెట్‌కు బయలుదేరింది. బిచ్కుందలోని మెయిన్ రోడ్డులో ఓ దుండగుడు మీకు పింఛన్ డబ్బులు వచ్చాయి. బ్యాంకు అకౌంట్లో పడ్డాయని మాయ మాటలు చెప్పి పక్కనున్న సందులోకి తీసుకెళ్లి ఆమె మెడలోని తులం బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి కుమారుడు బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలను పరిశీలించగా పెద్ద ఎడ్గి గ్రామానికి చెందిన వాగ్మారే దిగంబర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి విచారిం చగా చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు.చోరీ చేసిన బంగారు గొలుసును పెద్ద ఎడ్గి గ్రామానికి చెందిన సుబ్బుర్ వార్ తుకారాంనకు అమ్మినట్లు తెలిపాడు. దాంతో తుకారంను కూడా అరెస్ట్ చేశారు. కేసులో సాక్షాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రధాన నిందితుడు దిగంబర్ మృతి చెందడంతో.. దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి తుకారాంనకు బిచ్కుంద జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్ కుమార్ ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలి

**(మొదటి పేజి తరువాయి)**

పెట్టె ఆలోచన తీరు మారుతుందన్నారు. పరీక్ష కాలంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతూ సరైన విధంగా పరీక్షలు రాయలేని కారణంగా ఫెయిల్ అవ్వడం జరుగుతుందని, దానికి ఏమాత్రం కృంగిపోకుండా విద్యార్థులు మరల ప్రయత్నించాలే కానీ ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోను కావద్దని సూచించారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి చిన్న విషయానికి చిన్న పిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు మానసిక ఆందోళనలకు, నిరాశ,నిస్పృహలకు గురై తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైన తమను సంప్రదించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ,జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎటువంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావాద్దని, విద్యార్థులు తమ జీవితాలను పాడు చేసుకోకుండా, తల్లిదండ్రులు కలలు కంటున్న లక్ష్యం కోసం శ్రమించాలని సూచించారు. మొబైల్ ఫోనులను విద్యార్థులు సాధ్యమైనంతవ రకు దూరం పెట్టాలని అన్నారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్య దృఢత్వాన్ని నింపడం కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ముందుందని పేర్కొన్నారు. సాందీపని విద్యా సంస్థల ద్వారా 5సం.ల నుండి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడంపై ప్రశంసించారు .అనంతరం జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష విద్యార్థుల చేత మాదకద్రవ్యాలు నిరోధానికి, మానసిక ఆరోగ్య సంరక్షణకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాందీపని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, హెల్త్ ఎడ్యుకేటర్ సిద్దార్థ్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య రెంజల్**

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయి ంచుకోవాలని బోధన్ ఏరియా డిటి మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండల ంలోని నీలా, బోర్గం గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించు కోవాలని, దళారులకు విక్రయించి రైతులు మోసాల బారిన పడవద్దు అని అన్నారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడు రకానికి మద్దతు ధరకు విక్రయించు కుంటే రైతులు లాభాలు వస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు కృష్ణ, భాస్కర్, శివకుమార్, శ్యామల, పోశెట్టి, మనీ, తస్లీమ్, కాంగ్రెస్ నాయకులు గంగకృష్ణ, రఘు, ఎంఎల్ రాజు, సద్దాం, అలీమ్, మహిళా సమైక్య సంఘ సభ్యురాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నిజాం సాగర్ మండల మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి దొరని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శుక్రవారం పరామర్శించారు. కృష్ణారెడ్డి దొర గత కొన్ని రోజులుగా అనారోగ్య ంతో బాధపడుతూ హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. కృష్ణారెడ్డి దొర త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని,పార్టీకి వారి సలహాలు, సూచనలు అవసరమని, రాబోయే తరానికి దిశా నిర్దేశకులుగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వైద్యురాలు దివ్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసేటప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వర లక్షణాలు కనిపిస్తే స్థానిక వైద్య సిబ్బంది వద్దకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకట రమణ, హెల్త్ అధికారి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కళాశాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మల్లుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పల్లపు శంకర్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శు క్రవారం పరామర్శించారు. ఈనెల ఏడవ తేదీన పల్లపు శంకర్ తండ్రి పల్లపు ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మల్లుపల్లిలోని పల్లపు శంకర్ ఇంటికి వెళ్లి ముత్తయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గుండె నిబ్బరంతో ఉండాలని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, సిద్ధారెడ్డి, తునికి వేణు గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.



## ఆరు గ్యారెంటీల విధంగా బీసీ రిజర్వేషన్ల డ్రామా

**- మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేకనే 42 శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామా చేస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఎద్దేవా చేశారు. శు క్రవారం మండల కేంద్రంలోని రాం ప్రతాప్ థియేటర్ లో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే విధించిన విషయంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏండ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అని ప్రశ్నించారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారే తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారని, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 శాతం పెంపుపై పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్పించాలని, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి రాష్ట్రంలో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నాయకులు ధార బోయిన కృష్ణ, వెంకట్ రెడ్డి, మోతే శ్రీనివాస్, రాజారెడ్డి, సిద్ధిరాంరెడ్డి, సాయిబాబా, హన్మంత్ రెడ్డి, యాదగిరి, ఫరీద్, లక్ష్మీకాంతం, నరేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

**(మొదటి పేజి తరువాయి)**

ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేముల నరేందర్ రెడ్డి, మొహమ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవాత్రి అనిల్, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుని, హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**- చందూరి హన్మాండ్లు**

**సూర్య నసురుల్లాబాద్**



రిజర్వేషన్ కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు మోసం చేసిందని బిజెపి మండ లాధ్యక్షుడు చందూరి హన్మాండ్లుఅన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో పై హైకోర్టుస్టే విధించడం,ఈ పరిణామంపై స్పందిస్తూ,బిసిలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతుందని విమర్శించారు.గత ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన ,42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయా లంటే దానికి చట్టబద్ధత కల్పించాలన్న విషయం పై ఎటువంటి సలహాలు,సూచనలు తీసుకోకుండా కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని ఆరోపించారు. ఫలితంగా బిసిలతోపాటు అన్నివర్గాలకు అన్యాయం జరుగుతుందని,బిసిలకు రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకునే వరకుఊరుకోబోమన్నారు.42శాతం రిజర్వేషన్ సాధనకోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు.

## మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

**సూర్య రెంజల్**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లోని విక్రయిం చుకోవాలని ఐకెపి ఏపిఎం మోహన్ సూచించారు. రెంజల్ మండలంలోని అంబేద్కర్ నగర్, రెంజల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభిం చారు. రైతులు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులకు విక్రయించి రైతులు మోసాల బారిన పడవద్దు అని అన్నారు. వరి ధాన్యాన్ని ఏ గ్రేడు రకానికి 2399 మద్దతు ధరకు విక్రయించుకుంటే రైతులు లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు శివకుమార్, భాస్కర్, కృష్ణ, శ్యామల, పోశెట్టి, మనీ, తస్లీమ్, మహిళా సంఘ సభ్యురాలు, రైతులు తదితరులు ఉన్నారు.

## నేడు బాలికల దినోత్సవం

**సూర్య బాన్సువాడ.**

ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్స వం జరుపుకుంటారు. ఈ దినోత్స వం ఉద్దేశ్యం,బాలికల హక్కులను కాపాడడం, విద్య,ఆరోగ్యం,భద్రత,స్వేచ్ఛాజీవనానికిప్రాధాన్యం ఇవ్వడం.బాలిక ఒకఇంటిఅద్దం.ఆమెనవ్వు ఇంటి వాతావరణాన్ని సాను కూలంగా మార్చుతుంది.కానీ సమాజంలో ఇంకా చాలా చోట్ల బాలికలపై వివక్ష, అణచివేత, బాల్యవివాహం వంటి సమస్యలు కనిపి స్తున్నాయి.ఈ పరిస్థితిని మార్చడానికి ప్రతి తల్లిదండ్రి, ప్రతిఉపాధ్యాయుడు, ప్రతిపౌరుడు బాధ్యత వహించాలి.బాలికలకు సమాన విద్యా హక్కులు,ఆరోగ్య సేవలు, క్రీడలు మరియుసాంకేతిక రంగాల్లో అవకాశాలు కల్పించడం ద్వారామాత్రమే సమాజంముందుకు సాగుతుంది అనడంలో అతి యోశక్తి లేదు.బాలికచదువుకుంటే కుటుంబంఎదుగుతుంది,కుటుంబం ఎదిగితే దేశం అభివృద్ధి చెందుతుంది అనే సూత్రం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.ఈ బాలికల దినోత్సవం సందర్భంగా మనం ప్రతి బాలికను గౌరవించాలి ,ప్రోత్సహించాలి, ఆమె కలలకు రెక్కలు కట్టినప్పుడే వారికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన వారము అవుతాం.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

## - ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా 4వ మహాసభ శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో మహాసభలు జరిగాయి. ఈ మహాసభకు జయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని విమర్శించారు. నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు మహిళా శ్రామికులైన ఆశా వర్కర్ల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తుందని పేర్కొన్నారు ఆశా వర్కర్లు లేకపోతే గ్రామీణ ప్రాంత వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని తెలిపారు ఆశా వర్కర్లకు పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ధర్నాలు పోరాటాలు నిర్వహిం చకుండా పోలీసులు ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల్ని అరించటంలో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయో గించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే విధమైన వైఖరిని ప్రదర్శిస్తు న్నారని విమర్శించారు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇప్పటివరకు ఎందుకు జీవో విడుదల చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోతే అంత్యక్రియలు ఖర్చు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు. సిఐటియు నిర్వహించిన పోరాటాల వల్లనే ఆశా వర్కర్లకు గుర్తింపు వచ్చిందని తెలిపారు అసలు వేతనమే లేని స్థానంలో నుండి 9900 వేతనం పొందేటువంటి స్థాయికి ఆశ వర్కర్లు వచ్చారంటే అందుకు సిఐటియు పోరాటాలే కారణమని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభ సూచకంగా సిఐటియు జెండాని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి గారు ఆవిష్కరించారు ఈ మహాసభల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడా రు గత మూడు సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లు నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలను జిల్లా కార్యదర్శి రాజశ్రీ మహాసభ ముందు ఉంచారు. ఈ జిల్లా మహాసభకు జిల్లా అధ్యక్షురాలు ఇందిరా అధ్యక్ష వహించగా సిఐటియు జిల్లా నాయకులు రాజనర్సు బుధవారం అరుణ్ కుమార్ వీరయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించండి

## - సివిల్ సప్లై కమిషనర్ కు వినతి

**సూర్య బాన్సువాడ.**



తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రని రాష్ట్ర రైస్ మిల్లర్స్ సంఘ ప్రతినిధి బృం దం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, మిల్లర్ల సమస్యలను సవివరంగా విన్నవించి, వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా రాష్ట్రా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వీరేశం, కిష్టయ్య, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణతో పాటు వివిధ జిల్లాల రైస్ మిల్లర్స్ నాయకులు పాల్గొన్నారు. మిల్లర్ల తరఫున ప్రభుత్వం అమలు చేస్తున్న బియ్యం సేకరణ, చెల్లింపుల్లో జాప్యం, లాబ్ టెస్టింగ్ విధానం, గన్‌య్ బస్తా ల కొరత, మిల్లర్లపై విధిస్తున్న జరిమానాలు, మరియు రవాణా సమస్యలు వంటి పలు అంశాలను ప్రతినిధులు వివరించారు. మిల్లర్ల సమస్యలను ఓర్పుతో విన్న సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వీటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ సంఘ ప్రతినిధులు ప్రభుత్వం మిల్లర్లకు సహకరిం చాలని, పరిశ్రమ అభివృద్ధి దిశగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్

## -తొలగించాలని బీజేపీ డిమాండ్

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ చౌరస్తా లో ఉన్న పాత వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. స్థానికు లు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసు కోలేదనీ బిజెపి నాయకులు ఆరోపించారు. కాలనీ రోడ్డు కు అతిసమీపంలోనే ట్యాంక్ ఉండటంతో, ఎప్పుడైనా కూలిపోతుందనే భయంతో ప్రజలురాకపోకలకు ఇబ్బందిపడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పాత ట్యాంకును తొలగించి, కొత్త గా మరో ట్యాంకును నిర్మించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు తృప్తి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు అనిల్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు, బీర్కూర్ మండల అధ్యక్షు డు సాయి కిరణ్, హను మాన్ యాదవ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

## - సిఐటియు నాయకులు రాజనర్సు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్ల వాటర్ వార్డ్స్ విభాగంలో మున్సిపల్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్ల తుర్కపల్లి లో ఈ నెల్ల 14..15 తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఙ% ఎంప్లాస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు వేలాది కార్మికులు తరలి రావాలని పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా హమిలు అమలు చేయాలనీ కేటగిరి వేతనాలు ఇవ్వాలని 60 సంవత్సరాలు నిండిన మరియు చనిపోయిన కార్మికులకు 1000000 రూ.. రిటైర్మెంట్ బెనిపిట్ ఇవ్వాలని. ఇంటిలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కాకపోతే ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు తెలిపారు. మహబూబ్ అలీ జిల్లా కార్యధర్శి, ఉపాధ్యాక్షులు ప్రభాకర్ ఈ కార్యక్రంమ లో నాయకులు కార్మికులు 100మంది పాల్గొన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ &ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## - డిసిఓ రామ్మోహన్

**సూర్య నిజాంసాగర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కామారెడ్డి డిసిఓ రామ్మోహన్ అన్నారు. శుక్రవారం అచంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాల్ లో వరి ధాన్యం కొనుగోలు పై, కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యల గురించి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిఓ రామ్మోహన్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లొ వరి ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు 2,389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి రూ 2,369 రూపాయల మద్దతు ధర ను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టార్ టి. మురళీధర్ గౌడ్, జూనియర్ ఇన్స్పెక్టర్ అలీమ్, జూనియర్ అసిస్టెంట్ సృజన్. అచ్చంపేట్ సొసైటీ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ , మల్లూరు సొసైటీ కార్యదర్శి సాయిలు, గున్కుల్ సొసైటీ కార్యదర్శి రాములు లతోపాటు పిట్లం క్లస్టర్ పరిధి లోని సొసైటీల కార్యదర్శులు, సిబ్బంది , సెంటర్ ఇన్చార్జి లు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ శివసాయి నరసయ్య, సొసైటీ సిఈఓ రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, తోట సతీష్, వాకా మహేష్, డైరెక్టర్ స్వామి, రాజు ,లింబాద్రి, బాలయ్య, మాజీ కౌన్సిలర్ లింబాద్రి, దశ గౌడ్ ,పాపారా యుడు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఏజెంట్ పై కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం లోని బాడ్స్ గ్రామానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ భోదకుంట పోశెట్టి పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఎచ్ వో సుస్మిత తెలిపారు. బోధన్ లోని రాకాసి పేట ప్రాంతానికి చెందిన ప్యాట విజయకుమార్ ను మాలేసియా దేశానికీ కంపెనీ వీసా పై ఐదు నెలల క్రిందట ఏజెంట్ పోశెట్టి పంపించారు. అక్కడికి వెళ్లిన తర్వాత కంపెనీ వీసా కాదని విజయ్ కుమార్ కు తెలిసింది. ఏజెంట్ మోసం చేసాడని కుటుంబ సభ్యులకు చెప్పడంతో బాధితుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఎచ్ వో పేర్కొన్నారు.

# రోడ్ మరమ్మతుల పనులు ప్రారంభం

**సూర్య, భీమ్‌గల్**



గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. భీమ్‌గల్ నుండి బడా భీంగల్ వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతుల పనులు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి సీతక్క చొరవతో శుక్రవారం ప్రారంభించినట్లు మండల అధ్యక్షుడు బోధిరె స్వామి అన్నారు. ఈ పనుల ప్రారంభానికి కృషి చేసిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి కి భీమ్‌గల్ మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, దేవేందర్, వాక మహేష్, సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి, ఉపాధ్యక్షుడు గంగా మొహన్, గంగారపు లింబాద్రి, జలం ధర్, షాదుల్లా, ఆర్ఎంబి ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి సౌండ్ సిస్టం యూనిట్ వితరణ

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్ చిలుకల చిన్నమ్మ ఆలయానికి సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్ సౌండ్ సిస్టం అందజేశారు.. చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన ఆలయాన్ని విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఆధునీక రించారు. కొత్తనిర్మాణాలతో అందంగా అలంకరించారు. ఇటీవల విగ్రహ ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా చేపట్టారు. ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించడం భక్తి పాటల కోసం సౌండ్ సిస్టం కిట్ ను సొంత ఖర్చులతో జర్నలిస్టు శేఖర్ కొనుగోలు చేసి ఇచ్చారు. సంఘం ప్రతినిధులు ఆలయ కమిటీ సమక్షంలో యాంప్లిఫయర్, రెండు యూనిట్లు ఇతర పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ప్రవీణ్ రాజ్ కుమార్, గంగా ప్రసాద్, బాలకిషన్ లింబాద్రి, చక్ర ధర్, నర్సయ్య, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి అండర్ 14 కబడ్డీ క్రీడలకు బాలబాలికల జట్ల ఎంపిక

**సూర్య బాల్కొండ**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ( డీఎస్సీ) జిల్లా క్రీడామైదానం లో జరిగే కబడ్డీ పోటీలకు బాల్కొండ జోనల్ క్రీడాకారులను సెలక్షన్ నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని మండల క్రీడల అధికారి రాజ్ కుమార్ తెలిపారు, ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి గా బట్టు రాజేశ్వర్ పాల్గొన్నారు , బాల్కొండ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్పో టీలలో వ్యాయామ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాస్, డిటిఎఫ్ మండలాధ్యక్షుడు ఓ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేష్ కుమార్, గోపి ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### న్యాయ సేవాధికార సంస్థ, స్నేహ సొసైటీ వి కన్స్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నగరంలోని జిల్లా కేంద్రంలో గల జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఉదయభాస్కరరావు పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ అనేది అందరికీ సమస్యగా మారిందని ఫోనులో నెగిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు నెగిటివ్గా మారుతుందని పాజిటివ్ కాంటెంట్ చూస్తే మెదడు పాజిటివ్గాఫోన్ మారుతుందని ఆయన చెప్పారు ముఖ్యంగా పిల్లలలో సెల్ ఫోన్ ప్రభావం అధికంగా ఉందని వారికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని కావున తల్లిదండ్రులు వారి సమస్య ప్రారంభ దశలోనే డాక్టర్లకు చూయించి వారికి చికిత్స పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా మహిళా సెక్స్ వర్కర్లకు వృత్తిపరం గా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటా యని, వారికి అండగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిలుస్తుందని,మహిళా సెక్స్ వర్కర్లకు సుమారు




250 మందికి ప్రతినెల ఉచితంగా ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. అదేవిధంగా మానసిక వికలాంగుల పిల్లలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారు అని కావున వారిని సరైన సమయంలో మానసిక వైద్య నిపుణులకు చూయించి వారికి కావాల్సిన చికిత్సను పొంది వారి భవిష్యత్తు కోసం అవసరమైన సేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది నేటి సమాజంలో అందరికీ అవసరమే అన్నారు. మానసిక సమస్య చిన్నగా ఉన్నప్పుడే దాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్య నిపుణుల సహాయాన్ని తీసుకొని పూర్తి ఆరోగ్యంగా ఉండాలన్నారు. మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో చాలా అపోహలు ఉన్నాయని అపోహలను తొలగించుకొని ప్రత్యేక చికిత్స పొందినట్లయితే పూర్తి ఆరోగ్యంగా మారవచ్చున్నారు నేటి సమాజంలో చాలామంది యువత కల్తీకల్లుకు బానిసై అది మానేయగానే ఫిట్స్ లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని దీన్ని ఏదో పెద్ద వ్యాధిగా భావించకుండా త్వరగా మానసిక వైద్య నిపుణులు సంప్రదించి ఆరోగ్య సంబంధ చికిత్స, సూచనలు పొందాలన్నారు. మానసిక వికలాంగుల కోసం జిల్లాలో స్నేహ సొసైటీ చాలా కృషి చేస్తుందని వారిని ఆయన అభినందించారు. మానసిక వికలాంగులకు విద్య,వైద్య సౌకర్యాలు అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, డిచ్పల్లి సిడిపిఓ జ్యోతి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, అడ్వకేట్ ఆశా నారాయణ, స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు, మానసిక వికలాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మహిళా సెక్స్ వర్కర్లు, స్నేహ టి ఐ సిబ్బంది, ప్రత్యేక పాఠశాలల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రాలు సమర్పించిన అర్బన్ ఏమ్మెల్యే

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ప్రధాన ప్రజా సమస్యలు, అభివృద్ధి కి కావాల్సిన నిధుల పై దృష్టి సారిస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమగ్ర ప్రణాళిక, అంచనాల వ్యయంతో వినతి పత్రాలు సమర్పించాను.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అభిలాషను ప్రతిబింబించే కింది అంశాలను ప్రస్తావించాను:హౌసింగ్ - ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు ఐతే మా నిజామాబాదు అర్బన్ లో ల్యాండ్ కొరత వల్ల కేవలం 1757 మాత్రమే శాంక్షన్ అయ్యాయి.మిగిలిన 1753 మంది లబ్ధిదారులకు ప్రభుత్వమే భూమిని కేటాయించి ఇళ్ల నిర్మాణం చెప్పట్టాలని కోరడం జరిగింది. చంద్రశేఖర్ నగర్ కాలనిలో 4-5 ఎకరాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో 1753 మంది లబ్ధిదారులకు ఇండ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది.నాగారంలో డబుల్



ఇండ్ల మరమ్మతులకు గతంలో ఇచ్చిన 1.25 కోట్ల నిధులకు అదనంగా పనులు పూర్తి కావడానికి సరిపడా నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది.అభివృద్ధికి నిధుల కేటాయింపు, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు మరియు వైద్య సిబ్బంది నియామకం గురించి ప్రస్తావిస్తూ లేఖ ఇవ్వడం జరిగింది. ఇందూరు నగరం లో 10-12 ఎకరాల స్థలంలో ఇంటెగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అనువుగా జీ.ఓ.లో మార్పులు చేసి అనుమతి ఇచ్చి స్కూల్ నిర్మాణం చెప్పట్టాలి అని విన్నవించడం జరిగింది. సుమారు రెండు సంవత్సరాలు గడుస్త ఉన్న నియోజకవర్గ అభివృద్ధికి CPD నిధులు విడుదల కాలేదు. త్వరతిగతిన విడుదల చేయాలనీ కోరడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు రూపాయల తో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ వెంటనే కేటాయించాలి అని కోరడం జరిగింది. నియోగకవర్గం లోని పార్కులు, రోడ్లు మరియు జంక్షన్ అభివృద్ధి పనుల కోసం రూ.99.78 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసి పనుల జాబితాను సమర్పించడం జరిగింది. వాటికి అవసరం అయ్యే నిధులు వెంటనే విడుదల చేయాలనీ కోరడం జరిగింది. ఇందూరు నగర బస్సు స్టాండ్ లో ఆధునిక సౌకర్యాలతో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఖాళీ పోస్టులను భర్తీ చేసి లీడింగ్ లో ఉన్న నూతన కంపెనీలను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలి విన్నవించడం జరిగింది.నిజామాబాద్ అర్బన్ ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

# సహ చట్టం - 2005, వార్షిక వారోత్సవాలు

**- డి.ఎస్పి. సుంకరి శ్రీనివాసరావు**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005, 20వ వార్షిక వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సహ చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం ఏ సలీం ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు , కేక్ కట్ చేసి రాష్ట్ర డైరెక్టర్ సలీం కు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సలీం మాట్లాడుతూ 12 అక్టోబర్ 2005 లో అమలైన ఈ చట్టాన్ని ప్రజలు వజ్రాయుధం లా ఉపయోగించుకోవాలని అన్నారు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కూడా 5 అక్టోబర్ 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005,, 20వ వార్షిక వారోత్సవాలను ఘనంగా నిర్వహించాడనికి గర్వంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి సుంకరి .శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉన్నాయని, వీటిపై ప్రజా సమాచార అధికారి పేర్లు ఉంటాయని ప్రజలు ఆయా పోలీస్ స్టేషన్ల ద్వారా వారి కావలసిన ఎఫ్.ఐ.ఆర్., చార్జిషీట్లను కూడా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సి.ఐ. దొర గారి రాజారెడ్డి, లింగంపేట్ మండల సబ్ ఇన్స్పెక్టర్ దీపక్ కుమార్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సలహాదారులు




దండగుల లింగమయ్య,,షేక్ మదర్ పాష, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్, ప్రతినిధులు మహమ్మద్ మసూద్, అర్ యాదగిరి గౌడ్, శ్రీకాంత్,మోహన్ రెడ్డి, షేక్ అయూబ్ స్థానిక డిఎస్పి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సంప్రదాయబద్ధంగా ఉండాలి

**- కట్టు - బొట్టు "గాజులు "మహిళలకు ముఖ్యం**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ మహిళ వాసులు ఒకచోటకు చేరి అమ్మవారికి గాజులు సమర్పించి కాలనీలో ఉన్న మహిళలందరూ ఒకరికొకరు పారానితో చేతులను అలంకరణ చేసుకొని . ఒకరికొకరు బొట్టు గాజులు పెట్టుకొని మహిళలందరూ స్నేహభావంతో ఉంటూ తెలుగింటి ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా ఉండాలని. భారతీయ సంస్కృతిని నిలబెడదామని ప్రతిజ్ఞ చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 14 న ఉద్యోగ మేళ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల,కామారెడ్డి లో టి యస్ కె సి మరియు IMARTICUS వారి సౌజన్యంతో బ్యాంకింగ్ రంగం లో శాశ్వత ప్రాతిపాదికన నియామకాల కొరకు ఈ నెల 14,మంగళ వారం రోజు కళాశాలలో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డా కె విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు ఏదైనా డిగ్రీ/ బిటెక్ లో 50% మార్కులు కలిగివుండి , 26 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులుగా పేర్కొన్నారు . ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం రోజు ఉదయం 10 :30 గంటల లోపు రెస్యూమే మరియు ఆకాడమిక్ సర్టిఫికెట్స్ తో కళాశాలలో హాజరై సదవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల టి యస్ కె సి విభాగంలో లేదా బ్యాంకు ప్రతినిధి కుమార్ ని 9321825562 నెంబరులో సంప్రదించగలరని తెలిపారు.

## నిరుపేద రెడ్డిల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని నిరుపేద రెడ్డి సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, మండల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మండల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన కుంట లింగారెడ్డిని గ్రామ గుడాడి రెడ్డి సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కులస్తులలో పెద్ద ఎత్తున నిరుపేదలు ఉన్నారని, వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రెడ్డిల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పైడి రాజశేఖర్ రెడ్డి, నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు వేదికలో వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమం

**- నిర్వహించిన డిఆర్డిఓ సురేందర్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మీసన్ పల్లి రైతు వేదిక లో ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, నిజాంసాగర్ మూడు మండలాలకు ఈ ఖరీఫ్ సీజన్ కు సంబందించిన 43 వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ల కమిటీ మెంబెర్స్ కు డిఆర్డిఓ సురేందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు చేశారు, ఆయన మాట్లాడుతూ బుక్ కిపర్ కు ట్యాబు ఆపరేటర్, సెంటర్ ఇంచార్జి లకు వద్ల కొనుగోలు సెంటర్ లో కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి వివరించారు హమాలీల గురించి, ధ్యానం బస్తాల గురించి, సెంటర్ నిర్వహణ పై సలహాలు, సూచనలు తెలియజేశారు శిక్షణ కార్యక్రమనికి అగ్రికల్చర్ ఏ డి ఏ మధుశ్రీ, ఏవో నజీముద్దీన్ ఎల్లారెడ్డి, నిజాంసాగర్ ఏపీఎం లు రాంనారాయణ్ గౌడ్, ప్రసన్న రాణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పావని , సీసీ లు , వివో ఏలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ , డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ నాగరాణి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ, సాందీపని డిగ్రీ కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షా సమయంలో సన్నద్ధం కావాలని, టీనేజ్ లో వచ్చే అవరోధాలను అధిగమించాలని తద్వారా మానసిక ఆరోగ్యం ప్రశాంతంగా ఉండటమే కాకుండా చదువుపై ఎక్కువ దృష్టి పెట్టె ఆలోచన తీరు మారుతుందన్నారు. పరీక్ష కాలంలో విద్యార్థులు ఆందోళనకు




గురవుతూ సరైన విధంగా పరీక్షలు రాయలేని కారణంగా ఫెయిల్ అవ్వడం జరుగుతుందని, దానికి ఏమాత్రం కృంగిపోకుండా విద్యార్థులు మరల ప్రయత్నించాలే కానీ ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోను కావద్దని సూచించారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి చిన్న విషయానికి చిన్న పిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు మానసిక ఆందోళనలకు, నిరాశ,నిస్పృహలకు గురై తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైన తమను సంప్రదించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ,జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎటువంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావాద్దని, విద్యార్థులు తమ జీవితాలను పాడు చేసుకోకుండా, తల్లిదండ్రులు కలలు కంటున్న లక్ష్యం కోసం శ్రమించాలని సూచించారు. మొబైల్ ఫోనులను విద్యార్థుల సాధ్యమైనంతవరకు దూరం పెట్టాలని అన్నారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్య దృఢత్వాన్ని నింపడం కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ముందుందని పేర్కొన్నారు. సాందీపని విద్యా సంస్థల ద్వారా 5సం.ల నుండి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడంపై ప్రశంసించారు. అనంతరం జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష విద్యార్థుల చేత మాదకద్రవ్యాలు నిరోధానికి, మానసిక ఆరోగ్య సంరక్షణకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాందీపని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, హెల్త్ ఎడ్యుకేటర్ సిద్దార్థ్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 42 మందికి కోర్టు శిక్షలు

**- జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**


మద్యం సేవించి మీ వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. కొంతమంది మద్యం మత్తులో వాహనం నడిపి స్వయంగా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరి నిర్లక్ష్యం కారణంగా నిరపరాధులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 42 మందికి శిక్షలు విధించింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో 4 మందికి జైలు శిక్ష (4 మందికి 1 రోజుల జైలు మరియు 1000 జరిమానా ఒక్కోరికి)

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధి లో 2 మందికి జైలు శిక్ష (2 మందికి 1 రోజుల జైలు మరియు 1000 జరిమానా ఒక్కోరికి) సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఒక వ్యక్తికి 1 రోజు జైలు ం 1000 జరిమానా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి 1 రోజు జైలు ం 1000 జరిమానా కామారెడ్డిలో 13 మంది, దేవునిపల్లి లో 15 మంది, బీబీపేట్ , భిక్నూర్, దోమకొండ PS లో 2 మంది ఒక్కోరిగా మొత్తం 34 మంది, 34,000 జరిమానా విధించడం జరిగింది.కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపకూడదని పిలుపునిచ్చారు. “మీ కుటుంబ సభ్యుల భద్రతను, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఎవరూ మద్యం సేవించి వాహనం నడపరాదు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం” అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కామారెడ్డి పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని, మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడడమే పోలీసులు చేపడుతున్న ప్రతి చర్య వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఎస్పీ రాజేష్ చంద్ర వివరించారు.

# జిపిఓగా బదిలీపై వెళ్తున్న మాణిక్యంకు ఘన సన్మానం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన దుబాషి మాణిక్యంకు లింగంపేట్ ఎంపీడీవో నరేష్,ఎంపిఓ మలహరిలు షాలువ కప్పి ఘనంగా సన్మానించారు.గత మూడు సంవత్సరాలుగా లింగంపేట్ గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన మాణిక్యం, మొన్న వెలువడిన జిపిఓ ఫలితాల్లో రెవెన్యూ డిపార్ట్మెంట్ జిపిఓగా ఎంపిక కావడంతో ఆయన శుక్రవారం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుండి రెవిన్యూ డిపార్ట్మెంట్ జిపిఓగా లింగంపేట్ 2 కు బదిలీపై వెళుతున్న దుబాసి మాణిక్యం ను పంచాయతీరాజ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ పవన్,సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, జూనియర్ అసిస్టెంట్లు రాజు,విజయ్, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్ కుమార్,అశ్వక్ లింగంపేట్ గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు

# ఈనెల 13 న కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతోఎమ్మార్పీఎస్ నిరసనలు

**- జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ**

**సూర్యఎల్లారెడ్డి**



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి,న్యాయ వ్యవస్థ పై భారతరాజ్యాంగం, ప్రజాస్వామ్యం, యావత్తు దళిత సమాజం పై జరిగిన తీవ్రమైన దాడి గా తెలియ చేస్తున్నాం సంఘటనపై లో వ్యక్తి మాత్రమే కాకుండా దీని వెనుక ఉన్న శక్తులనువెలికి తీయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉన్నదని గుర్తు చేస్తున్నాంసామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాలు ప్రజాస్వామిక వాదులతో పది రోజుల పాటు నిరసన కార్యక్ర మాలు కొనసాగిస్తామని అందుకు ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల తో పాటు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం,అని తెలిపారు. ఎల్లారెడ్డి లో కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, మండల అధ్యక్షులు రామగల్ల శివానందం మాదిగ,సట్టిగారి లక్ష్మీ మాదిగ, నాయకు లు కొత్తూరు సాయిలు మాదిగ, గాంధారి గంగారాం,తొంట సాయిలు, సాయి వరుణ్,సామేలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలకు బానిసలు కావద్దు

**- ప్రిన్సిపల్ ఈ.లక్ష్మీనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి**




ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నేటి యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీలలో కళాశాల స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందనీ. నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఇ . లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను విజ్ఞానం పెంపొందించుకోవడానికి మాత్రమే ఉపయోగించుకోవాలి. పక్కదారి పట్టించే అంశాల జోలికి పోవద్దు.అని సూచించారు సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారితే అది మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందనీ .ఈ విషయమై కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఎం.చంద్రకాంత్, టీఎస్ కే సి ఇన్చార్జ్ శివకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎస్.చంద్రకాంత్, రాణి, సైన్స్ విభాగం ఇంచార్జ్ డా.బి. అరుణ్ కుమార్, అధ్యాపకులు శశిధర్, కృష్ణ ప్రసాద్, మోహిన్, మహముద్, దశరథ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధికారి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ జిల్లా శాఖ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కు నూతనంగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి గౌరవ శ్రీ సి ఎచ్ మధుమోహన్ గారిని ఈరోజు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల మరియు విధుల నిర్వహణలో టీఎన్జీవోస్ కామారెడ్డి శాఖ నిబద్ధతతో పని చేయడం తో పాటుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తుందని ఉద్యోగుల విధి నిర్వహణతో పాటుగా సామాజిక బాధ్యత కలిగిన సంఘంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గౌరవ జిల్లా రెవెన్యూ అధికారి గారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితోపాటు ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న టీఎన్జీవోస్ అభినందనలు తెలుపుతూ అందరం కలిసి పనిచేసే జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమంగా నిలపడంలో కృషి చేద్దాం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు సహా అధ్యక్షులు ఎమ్. చక్రధర్ కోశాధికారి ఎమ్. దేవరాజు కేంద్ర సంఘ బాధ్యులు కె. శివకుమార్ గారు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రాజేశ్వర్ EC మెంబర్ దత్తాద్రి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ శివసాయి నరసయ్య, సొసైటీ సిఈఓ రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, తోట సతీష్, వాకా మహేష్, డైరెక్టర్ స్వామి, రాజు ,లింబాద్రి, బాలయ్య, మాజీ కౌన్సిలర్ లింబాద్రి, దశ గౌడ్ ,పాపారా యుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి సౌండ్ సిస్టం యూనిట్ వితరణ

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్ చిలుకల చిన్నమ్మ ఆలయానికి సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్ సౌండ్ సిస్టం అందజేశా రు..చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన ఆలయాన్ని విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఆధునీకరించారు.కొత్తనిర్మాణాలతో అందంగా అలంకరించారు. ఇటీవల విగ్రహ ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా చేపట్టారు. ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించడం భక్తి పాటల కోసం సౌండ్ సిస్టం కిట్ ను సొంత ఖర్చులతో జర్నలిస్టు శేఖర్ కొనుగోలు చేసి ఇచ్చారు.సంఘం ప్రతినిధులు ఆలయ కమిటీ సమక్షంలో యాంప్లిఫయర్,రెండు యూనిట్లు ఇతర పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ప్రవీణ్ రాజ్ కుమార్, గంగా ప్రసాద్,బాలకిషన్ లింబాద్రి, చక్ర ధర్, నర్సయ్య,లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.